ఫోర్‌వేగా రోడ్డు విస్తరణ


రహదారికి రెండు వైపులా చదును చేసి బస్తాలు ఉంచి కట్టిన తాళ్లు


చెరుకూరులో కూల్చేసిన షాపులు

- ప్రారంభమైన రహదారి పనులు
- జగన్నాథపురం నుంచి చెరుకూరు వరకు విస్తరణ

వాజేడు: మండలంలోని జగన్నాథపురం నుంచి చెరుకూరు గ్రామం వరకు ఉన్న 10 కిలో మీటర్ల జాతీయ రహదారి(డబుల్‌రోడ్డు)ను ఫోర్‌వేగా విస్తరిస్తున్నారు. ఇప్పటికే జేసీబీలతో రహదారికి ఇరువైపులా పనులు చేపట్టారు. చెట్లు, పొదలు తొలగించడంతో పాటు గ్రామాలు ఉన్న చోట దుకాణాలు, ఇళ్ల తొలగింపు కార్యక్రమాలు జరుతున్నాయి. రహదారి పొడవున గ్రామాలు ఉన్న చోట 100 అడుగులు (27 మీటర్లు), గ్రామాలు లేని చోట 40 అడుగులు(12 మీటర్లు) మేర చదును చేస్తున్నారు. గ్రామాల్లో రహదారికి ఇరువైపులా మీటరు మేర సర్వీస్ రోడ్డు, డ్రైయినేజీ పనులు చేయాల్సి ఉంది. ఈ మేరకు జాతీయ నియమ నిబంధనల ప్రకారం రహదారి విస్తరణ కోసం స్థలాన్ని చదును చేస్తున్నారు.


దూలాపురం వద్ద చదును చేసిన రహదారి

10 కిలో మీటర్లు రూ.120 కోట్లు

జగన్నాథపురం నుంచి చెరుకూరు వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.120 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 10 కిలోమీటర్లు నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. అందులో

18 నెలల్లో పూర్తి..

నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులను 18 నెలల కాలంలో పూర్తి చేయాల్సి ఉంది. రహదారి పనులు మంజూరై సుమారు 4 నెలలు గడుస్తుంది. సమయం తక్కువగా ఉండటంతో ఆ కాల వ్యవధిలో పనులను పూర్తి చేస్తారా? లేదా? అని మండల ప్రజలు ఆలోచిస్తున్నారు.

> **సకాలంలోనే పనులు పూర్తి**
>
> జాతీయ రహదారి విస్తరణ పనులు సకాలంలోనే పూర్తవుతాయి. కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో 100 అడుగులు, గ్రామాలు లేని చోట 40 అడుగుల మేర రహదారి విస్తరణ జరుగుతుంది. సుమారు రూ.120 కోట్లతో 18 నెలల కాలంలో పనులను పూర్తి చేయాల్సి ఉంది.
>
> – రామ్మూర్తి, జేఈ నేషనల్ హైవే

క్రీడలతో మానసికోల్లాసం

- కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సూర్య

ములుగు: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సూర్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుమూల మండలంలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎస్సై వెంకటేశ్, కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బైరేశ్, మండల అధ్యక్షుడు అఫ్సర్ పాషా, మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, సుమన్, అన్వేష్, నాగేష్, సాంబశివరావు, సుమన్ పాల్గొన్నారు.


ములుగు: కబడ్డీ ఆడుతున్న సూర్య

మావోయిస్టులకు సహకరించొద్దు

- ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట: మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని ఎస్సై కమలాకర్ అన్నారు. మండలంలోని దేవునిగుట్ట గొత్తికోయ గిరిజనులకు ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ విద్రోహశక్తులకు సహకరించి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై కమలాకర్

క్లుప్తంగా

రవీందర్‌ను గెలిపించాలి



ములుగు: ఎస్‌టీయూ ములుగు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జాక్టో అభ్యర్థి పూల రవీందర్ తరుపున ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ ఇండోర్ ప్లే గ్రౌండ్‌లో ఉపాధ్యాయ లెక్చరర్లను కలిసి పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరుప సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, ములుగు మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్ హమీద్, ఉపాధ్యాయులు పాడియ రవి, వాజేడు మండల అసోసియేట్ నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సన్మానం



వెంకటాపురం(ఎం): బీజేపీ మండల అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన పైడాకుల మల్లేశ్‌ను ఆదివారం మండలంలోని పాలంపేటలో బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో కాషాయజెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కారుపోతుల యాదగిరి, పత్తి నాగేశ్వర్‌రావు, కొత్త వీరస్వామి, సురేష్, కుమారస్వామి, శ్రీనివాస్, ధర్మయ్య, రాందాస్, సంతోష్, వినోద్, విక్రాంత్, నాగరాజు, ధరంసింగ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



ములుగురూరల్: జిల్లాలోని అన్ని మండలాల సీపీఐ నాయకులు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి జంపాల రవీందర్ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో సీపీఐ జోనల్ కమిటీ సమావేశం బండి నర్సయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. పలు వర్గాల ప్రజల కోసం నిత్యం పోరాటాలు సాగిస్తున్న సీపీఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తేనే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ముత్యాల రాజు, పడి సారయ్య, బండారి శ్రీనివాస్, నాసర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండి అంజద్‌పాష, ఇంజం కొమరయ్య, అయిలయ్య, ప్రజా సంఘాల నాయకులు రాజేందర్, రాజు, సరోజన, భిక్షపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గోవిందరావుపేట: మండల కేంద్రానికి చెందిన సిరికొండ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆదివారం పరామర్శించి రూ.3500 నగదుతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జెట్టి సోమయ్య, నాగేందర్‌రావు, పెండెం శ్రీకాంత్, తుమ్మల శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయిలో..

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన బుర్ర వీరలక్ష్మి ఆదివారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. 12 రోజుల వ్యవధిలోనే భర్త, భార్య ఇద్దరు మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య తదితరులు ఉన్నారు.

ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మృతి


నారాయణ(ఫైల్)

మంగపేట : మండలంలోని తిమ్మంపేటకు చెందిన మంగపేట రైతు సేవా సహకార సంఘం(ఎఫ్ఎస్‌సీఎస్) మాజీ వైస్ ప్రెసిటెంట్ చిలకమర్రి నారాయణ(65) శనివారం రాత్రి మృతి చెందాడు. గత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు.

రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్‌గా వసంత శ్రీనివాస్

ఏటూరునాగారం: మండల పరిధిలోని బానాజీ బంధం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వసంత శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్‌గా నియామకం అయ్యారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య పాల్గొని శ్రీనివాస్‌ను సన్మానించారు. అనంతరం డైరెక్టర్ పదవీ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు, యువజన, మహిళా, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నియామకపత్రాన్ని అందజేస్తున్న సూర్య

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి


వాజేడు: అవగాహన కల్పిస్తున్న ఎస్సై కృష్ణ ప్రసాద్


వాజేడు: అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

- సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ బండారి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం సీఐ బండారి కుమార్ ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతి రావు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.

వాజేడు: వాహనంపై బయటకు వెళ్లి క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చే దాక మన కోసం ఎదురు చూసే కుటుంబం ఉంటుందని వాజేడు, పేరూరు ఎస్సైలు రాజ్‌కుమార్, గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని టేకులగుడెంలో ఎస్సై కృష్ణ ప్రసాద్, పెద్దగొళ్లగూడెంలో ఎస్సై రాజ్‌కుమార్‌లు వేర్వేరుగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వాహనాలపై వెళ్లే సమయంలో ఫోన్లు మాట్లాడవద్దని తెలిపారు.


వెంకటాపురం(కె): అవగాహన కల్పిస్తున్న సీఐ బండారి కుమార్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


వెంకటాపురం(ఎం): ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2010–11 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరూ ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు తూటి రాజేందర్, తిరుపతి, ప్రశాంత్, రియాజ్, వేణు, గీత, రమ, కావ్య, సింధూజ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: ములుగు మండలంలోని జంగాలపల్లి దివ్యజ్యోతి గురుకుల విశ్వవిద్యాలయంలో 2000–01 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి చదివి 25 ఏళ్ల సందర్భంగా కేక్ కట్ చేసి సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ర రాజేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు సిద్ధం రఘు, మురళీధర్ రావు, శ్రీకాంత్‌రెడ్డి, నూనె సంతోష్, రాంగోపాల్ రావు, నల్లా చిరంజీవి, మాధవరావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


ములుగు రూరల్: జంగాలపల్లిలో..

మాదిగలు తరలిరావాలి

- కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ బుచ్చయ్య


రథయాత్రలో మాట్లాడుతున్న బుచ్చయ్య

ఏటూరునాగారం: వెయ్యి గొంతులు లక్ష డప్పుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగలు తరలిరావాలని కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ బుచ్చయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి వెయ్యి గొంతులు... లక్ష డప్పుల ప్రచార రథ యాత్ర చేరుకుంది. ఈసందర్భంగా ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకొని అంబేడ్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కళా చైతన్య యాత్ర ఏటూరునాగారం మండలానికి చేరుకుందన్నారు. 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి సమయంలో అమలు కోసం మరొక ఆత్మగౌరవ పోరాటం చేయాల్సి ఉందన్నారు. 59 కులాల సమాన హక్కులు సామాజిక న్యాయం కోసం ప్రతి మాదిగబిడ్డ డప్పుతో కదలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు రేలా కుమార్, గద్దర్ యాకయ్య, రాగుల శంకర్, మోతె రమేష్, మందతపెల్లి నవీన్, మడిపల్లి శ్యామ్, వావిలాల స్వామి, శంకర్, సాంబశివరావు, పడిదల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం ఆదర్శం


ములుగు రూరల్: వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


వెంకటాపురం(ఎం)లో..

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు రూరల్: వివేకానందుడి జీవితం ఆదర్శమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బలరాం హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపుడి భాస్కర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రవీంద్రాచారి, జిల్లా నాయకులు కృష్ణాకర్‌రావు, విశ్వనాద్, రాజ్‌కుమార్, రవిరెడ్డి, రాకేష్, మాజీ మండల అధ్యక్షుడు కుమార్, మహేందర్, పాపిరెడ్డి, హేమాద్రి, కట్టయ్య, భిక్షుగౌడ్, సురేష్ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని నల్లగుంట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు తంగెళ్లపల్లి శ్రీధర్, గువ్వ శరత్, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

హక్కుల కోసం ఉద్యమించాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి: గీత కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను మండలంలోని కాటాపూర్‌లో ఎల్లమ్మ గుడి తాటి వనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత వృత్తి పింఛన్ రూ.4 వేలు తక్షణమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ, నాయకులు సదయ్య, మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్, బెల్లంకొండ రోశయ్య, తడక రవీందర్, మధు, రవి, రాజు, సదానందం, నరేష్, గణేష్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సెల్ కంపెనీల పేర్లతో కొంత మంది సైబర్ నేరగాళ్లు ఆఫర్ ఉందని, బహుమతి వస్తుందని మోసం చేస్తారని అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సైబర్ నేరాలకు అవగాహన కల్పించే పోస్టర్లను సోషల్‌మీడియాలో పోస్టు చేసి అందరికి అవగాహన కల్పించారు. సెలవులు కావడంతో ఇంటిలో ఉండే చిన్నారులు బయటకు వెళితే ఎక్కడి వెళ్తున్నారు.. ఏం చేస్తున్నారని కంట కనిపెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. చెరువులు, వాగులకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పతంగులు ఎగిరేసే క్రమంలో భవనాలపై నుంచి పడిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఖాళీ స్థలాలలో పతంగులను ఎగురవేసుకోవాలని ఆయన కోరారు.

దిగబడిన ఇసుక లారీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని కొండాపురం గ్రామ సమీపంలో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై ఇసుక లారీ ఆదివారం ఉదయం దిగబడింది. రోడ్డుపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి మరమ్మతుల పేరుతో కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి వదిలేడంతో రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. దీంతో రోడ్డుపై రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైన అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయించేలా చర్యలు చేపట్టాని మండల ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై దిగబడిన లారీ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లి రూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని 119 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.32,65,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెరిక కుల సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్, అర్బన్ నాయకులు చుంచు ఆంజనేయులు, సహదేవ్, భారత శ్రీని వాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.